| | | | |
|---|---|---|---|
| <?xml version="1.0" ?> | | | |
| <?xml-stylesheet type="text/css" href="home.css"?> | | | |
| <Doc id="tel-w-media- | TE00005(a) | " | lang="Telugu"> |
| <Header type="text"> | | | |
| <encodingDesc> | | | |
| <projectDesc> | CIIL-Telugu Corpora, Monolingual Written Text | | </projectDesc> |
| <samplingDesc> | Simple written text only has been transcribed. Diagrams, pictures, tables and verses have been omitted. Samples taken from page 14-15, 30-31, 44-45, 60-61, 74-75, 90-91, 104-105, 120-121, 134-135, 150-151 | | </samplingDesc> |
| </encodingDesc> | | | |
| <sourceDesc> <biblStruct> <source> | | IGML [Indira Gandhi Memorial Library (University of Hyderabad)] | |
| | <category> | Social Sciences | </category> |
| | <subcategory> | Political Science | </subcategory> |
| | <text> | Book | </text> |
| | <title> | శాస్త్రీయ కమ్యూనిజం: ఆధునిక వక్రభాష్యకారులు | </title> |
| | <vol> | | </vol> |
| | <issue> | | </issue> |
| </source> | | | |
| <textDes> | | | |
| | <type> | | </type> |
| | <headline> | | </headline> |
| | <author> | | </author> |
| | <translator> | | </translator> |
| | <words> | 3180 | </words> |
| </textDes> | | | |
| <imprint> | | | |
| | <pubPlace> | India-Vijayawada | </pubPlace> |
| | <publisher> | విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ | </publisher> |
| | <pubDate> | 1977 | </pubDate> |
| </imprint> | | | |
| <idno type="CIIL code"> | | 4652 | </idno> |
| <index> | | TE00005 | </index> |
| </biblStruct> </sourceDesc> | | | |
| <profileDesc> <creation> | | | |
| | <date> | 03-Dec-2010 | </date> |
| | <inputter> | H.S.Rupa | </inputter> |
| | <proof> | | </proof> |
| </creation> | | | |
| <langUsage> | | Telugu | </langUsage> |
| <wsdUsage> | | | |
| <writingSystem id="ISO/IEC 10646">Universal Multiple-Octet Coded Character Set (UCS). </writingSystem> | | | |
| </wsdUsage> | | | |
| <textClass> | | | |

| | | |
|---|---|---|
| <channel mode="w"> | print | </channel> |
| <domain type="public"> | | </domain> |

</textClass>
</profileDesc>
</Header>

<text><body>

| | | |
|---|---|---|
| <p> | సోవియట్ యూనియన్, తదితర సోషలిస్టు దేశాలకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున ప్రచారం జరుపుతూ లెనిన్ దేశాన్ని, పార్టీని, సోవియట్ ప్రజలను నీలాపనిందల పాలుజేస్తూ మావో యిస్టులు అత్యంత కరడుగట్టిన ప్రపంచ సామ్రాజ్యవాద, ఫాసిస్టు శక్తులకు ప్రత్యక్షంగా సహాయపడుతూ, శాంతి, సామాజిక న్యాయాలకోసం జరిగే పోరాటాల పురోగతికి ఆటంకాలు కల్పిస్తున్నారు. నేటి పెకింగు నాయకులు అనుసరిస్తున్న దురహంకార పూరిత, సోవియట్ వ్యతిరేక విధానం, మొత్తం అంతర్జాతీయ వాతావరణాన్నే కలుషితం చేస్తున్నది. ఉద్రిక్తతల నివారణ పంథాకు వ్యతిరేకంగా, ప్రపంచ సోషలిజం వినాశనం కోసం వీరు చేబట్టిన ప్రమాదకరమైన పంథా సమస్త ప్రజల ప్రయోజనాలకు విరుద్ధమైనది. కమ్యూనిస్టు నినాదాల చాటున వీరు వాస్తవంలో కమ్యూనిస్టు వ్యతిరేక శిబిరంలో చేరిపోయి, శాస్త్రీయ కమ్యూనిజాన్ని అపఖ్యాతిపాలు చేస్తున్నారు. | </p> |
| <p> | శాంతి, సోషలిజం ఆశయాలను బలపరచే వారంతా మావోయిస్టు లనుసరిస్తున్న విధానాన్ని నానాటికి మరింత యొక్కువగా ఖండిస్తున్నారు. మార్క్సిస్టు- లెనినిస్టు పార్టీలు మావోయిజాన్ని విప్లవోద్యమానికి గల ప్రధాన మార్క్సిస్టు వ్యతిరేక జాతీయవాద ప్రమాదంగా గుర్తించి కృత నిశ్చయంతో ప్రతిఘటిస్తున్నాయి. మావోయిజం యొక్క లెనినిస్టు వ్యతిరేక, దురహంకారపూరిత సిద్ధాంతాన్ని, విధానాన్ని బట్టబయలు చేయడమన్నది ప్రపంచ సోషలిజం, అంతర్జాతీయ కమ్యూనిస్టు కార్మికోద్యమాల, సమస్త సామ్రాజ్యవాద వ్యతిరేక ఉద్యమాల ఐక్యతను పటిష్ఠం చేసేందుకు దోహదం చేస్తుంది. నవసమాజ నిర్మాణంలో విజయాలు సాధించిన సోషలిస్టు దేశాలు మావోయిస్టుల చీలికదారీ కార్యకలాపాలను పరిమితం చేసి, దానినుండి ఉద్భవిస్తున్న వ్యతిరేక ఫలితాలను నిర్వీర్యం చేసేందుకు అనువైన సమన్వయ పూర్వక విదేశాంగ విధానాన్ని నిలకడగల అనుసరించడం శాస్త్రీయ కమ్యూనిజం, నిలకడగల మార్క్సిస్టు — లేనినిస్టు విధానాల బలాన్ని, ఉపయోగాలను నిర్దుష్టంగా నిరూపిస్తున్నాయి. దాని రూపమే దయినప్పటికీ, సిద్ధాంత రంగంలో రివిజనిజం అవకాశవాద ఆచరణకు మార్గాన్ని సుగమం చేస్తుంది; కమ్యూనిస్టు కార్మిక పార్టీల్లోకి దూరి, వాటిపై తన గాఢ ప్రభావాన్ని బరపి, విప్లవ పోరాటానికి గల సమస్త అవకాశాలను పూర్తిగాను, శక్తివంతంగాను వినియోగించుకోకుండా నిరోధిస్తుంది. కనుక మార్క్సిస్టు – లేనినిస్టు పార్టీలు అవకాశవాదాన్ని - అది ఏ రూపంలోవున్నా, ఏ రకానికి చెందినా ఖచ్చితంగా వెనక్కి కొట్టాలి. | </p> |
| <p> | ఈ పుస్తకం “స్వేచ్ఛా ప్రపంచం”లోని ప్రజా బాహుళ్య ప్రచార సాధనాలు విస్తృతంగా ప్రచారం చేస్తున్న కొన్ని మితవాద – రివిజనిస్టు భావాలను గూర్చి పరామర్శిస్తుంది. శాస్త్రీయ కమ్యూనిజం యొక్క మూడు కీలకదృగంశాలైన — నేటి విప్లవగతి క్రమం వెనుకగల చోదకశక్తుల స్వభావము — ఆ గతిక్రమ సారాంశము, వాస్తవ సోషలిస్టు వ్యవస్థ అభివృద్ధి, సామాజికాభివృద్ధిలో మార్క్సిస్టు – లెనినిస్టు పార్టీల పాత్ర — అనే వాటిపై రివిజనిస్టుల వాదాలను ఈ పుస్తకం పరిశీలిస్తూంది. | </p> |

| | | |
|---|---|---|
| | | |
| <p> | ఇదంతా ఏ విశిష్టమైన అర్థంలో ఇంజనీరింగు, సాంకేతిక కార్మికులను ఉత్పాద కార్మికులుగా పరిగణించవచ్చునో, సమిష్టి శ్రామిక గణంలో ఒక భాగంగా గుర్తించవచ్చునో, వారి పని స్వభావంలో గాని, సామాజిక శ్రమవిభజనలో వారు నిర్వర్తించే పాత్రలోగాని, వారు కార్మికవర్గం నుండి సాంఘికంగా ఎలా విభేదిస్తారో తెలియజెపుతుంది. | </p> |
| <p> | కనుక, మార్క్స్ ఉపయోగించిన "ఆర్బీటర్" అన్న పదాన్ని "కార్మికుడ"ని గాక "శ్రామికుడు"గా అనుసరించి అర్థం చేసుకోవడం మరింత నిక్కచ్చిగా వుంటుంది, అందువల్లనే "గ్లెసామ్టార్బీటర్" అన్న పదాన్ని" కార్మిక సమూహం"గా గాక "సమిష్టి శ్రామికుని"గా అనువదించడం సరయిందవుతుంది. | </p> |
| <p> | "పెట్టుబడి"లోని మరోచోట కూడా యీ అన్వయానికి అదనపు మద్దతు లభిస్తుంది. పెట్టుబడిదారీ ఫ్యాక్టరీలో శ్రామికుల సాంకేతిక పరమైన విభజనను వర్ణించే సందర్భంలో మార్క్స్, యంత్రానికి తమ భౌతిక శ్రమను అర్పించే యంత్రపనివారు, వారి సహాయకులు, యితర అనుబంధ కార్మికులవంటి కొన్నిరకాల కార్మికులను ప్రత్యేకించి పేర్కొన్నారు. ఆయన యింకా యిలా అన్నారు: "యీ రెండు ప్రధాన వర్గాలకు తోడు సంఖ్యరీత్యా అంత ప్రధానం కాని వ్యక్తుల సమూహం వుంది. మొత్తం యంత్రాలను సక్రమంగా కనిపెట్టి వుండడం, అవసరమైనప్పుడల్లా వాటివి మరమ్మత్తు చేయడం వృత్తిగా గల యంజనీర్లు, మెకానిక్కులు, జాయినర్ లు వగైరాలే వీరు. వీరు శ్రేష్ఠమైన పనివారు. వీరిలో కొందరు శాస్త్రీయ విద్యా సంపన్నులు. మరికొందరు మంచి వృత్తి నిపుణులుగా శిక్షణ పొందినవారు; యీ శ్రేణికి చెందినవారు ఫ్యాక్టరీని నడిపే శ్రామిక వర్గానికి భిన్నమైనవారు, ఆ వర్గానికి సముదాయంగా కలిపేవారు మాత్రమే." | </p> |
| <p> | అందువల్ల మార్క్స్ సామాజిక శ్రమ విభజనలో వారి పాత్రను బట్టిన్ని, వారి విద్యాస్థాయిని బట్టిన్ని ఇంజనీర్లు, మెకానిక్కులను కార్మిక వర్గం నుండి వేరుచేసి చూశారు. | </p> |
| <p> | సాంకేతిక పరమైన శ్రామిక విభజన స్వభావ విర్దేశం చేసేప్పుడు ఇంజనీరింగు, సాంకేతిక సిబ్బందిని సమిష్టి శ్రామిక గణ విభాగంగా మార్క్స్ గుర్తిస్తారు. కాని సామాజిక శ్రమ విభజనను పరిశీలించే సందర్భంలో, పెట్టుబడిదారీ విధానం క్రింద మానసిక, శారీరక శ్రమలమధ్య గల వైరుధ్యాన్ని ఎత్తి చూపుతూ, యీ సిబ్బందికి, కార్మికులకు మధ్య స్పష్టమైన విభజనరేఖను గీస్తారు. | </p> |
| <p> | "పెట్టుబడిదారు ఆయా కార్మికులపై వ్యక్తిగతంగాను, కార్మిక బృందాల మీదను ప్రత్యక్ష నిరంతర నిఘా వుంచే పనిని ఒక ప్రత్యేక తరహా వేతన-కార్మికునికి అప్పగిస్తారు. పెట్టుబడిదారు యొక్క ఆధ్వర్యంలో వున్న పారిశ్రామిక కార్మిక సైన్యానికి, నిజమైన సైన్యానికి వలే, అధికారులు (మేనేజర్లు), సార్జెంట్లు (ఫోర్మన్లు, ఓవర్సీర్లు) పని జరుగుతుండగా పెట్టుబడిదారు తరఫున, అతని పేరుమీద అజమాయిషీ చేయడానికి అవసరమవుతారు. ఈ తనిఖీ కార్యక్రమమే వారి సువ్యవస్థితమైన, ప్రత్యేకించబడిన విధి అవుతుంది." పైకి సూపర్వైజర్లు కూడా వేతన కార్మికుల తరహాకి చెందినప్పటికీ వారు కార్మికవర్గంలో భాగస్వాములు కాజాలరు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులపై తనిఖీ పనికి బదులుగా సంక్లిష్టమైన యంత్రాలపై "నిఘా"వేసి వుంచేపనికి మారినట్టి యింజనీర్లు, సాంకేతిక నిపుణులుకూడా కార్మికవర్గంలో చేరిపోజాలరు. | </p> |

| | | |
|---|---|---|
| <p> | వారిక ఏ మాత్రమూ కార్మికులపై తనిఖీదారులుగా పనిచేయరు. వారిని మరింత దోపిడి చేసేందుకు సాయపడరు. భౌతిక వస్తూత్పత్తిలో పాల్గొంటారు. లేదా సేవారంగంలో పనిచేస్తారు. కాని యిదేదీ యీ రకమైన పనివారిని కార్మికవర్గంలో ఒకరిగా జమకట్టేందుకు అవకాశ మివ్వదు. ఆర్థిక పరిభాషలో వారు క్రమంగా శ్రామికవర్గ లక్షణాలను సంతరించుకున్నా, సాంఘికంగా వారు కార్మికవర్గం కన్నా భిన్నంగానే వుంటున్నారు. | </p> |
| <p> | శాస్త్రీయ, సాంకేతిక పురోగతి ఫలితంగా కార్మికుల ఉత్పాదక కార్యకలాపాల్లో మేధో శ్రమ అధికాధిక అనుపాతంలో కావలసివస్తుంది. అదే సమయంలో భౌతిక వస్తూత్పత్తిలో ప్రత్యక్ష పాత్ర వహించే ఇంజనీర్లు, సాంకేతిక నిపుణుల సంఖ్య పెరుగుతుంది. అనేక ఉత్పత్తి విభాగాల్లో సాధారణ విద్య, విశిష్ట శిక్షణా అవసరాలు ఎంతగా పెరిగి పోయాయంటే సుశిక్షితులైన సాంకేతిక నిపుణులు, కడకు ఇంజనీర్లు కూడా కార్మికులుగా పని చేస్తున్నారు. ఈ సాంకేతిక నిపుణులు, ఇంజనీర్లు అత్యంత విశిష్ట అర్హతలు గల విభాగంగా కార్మికవర్గానికే చెందుతారు. ఈ సందర్భములో మనం చూచే దేమంటే, కార్మికవర్గ శ్రేణులలోకి కొన్ని ఇంజనీరింగు సాంకేతిక నిపుణుల గ్రూపులు, అంటే మేధావులు వచ్చి చేరడంగాదు, కార్మికవర్గంలోనే, ప్రత్యేక సాంకేతిక విద్యాశిక్షణ పొందిన ఒక కార్మిక విభాగం రూపొందడం. అంతేగాక యిప్పటికీ కార్మిక వర్గంలో సాంకేతిక నిపుణులు, ఇంజనీర్ల సంఖ్య తులనాత్మకంగా తక్కువగానే వుంది. ఫ్రెంచి కమ్యూనిస్టు పార్టీ 19వ మహాసభకు సమర్పించిన నివేదికలో జార్జిమార్షె (1968 జనాభా లెక్కల్లో) ఫ్రాన్సు నందలి దాదాపు 20 లక్షల ఇంజనీర్లు, సాంకేతిక నిపుణులు, యాజమాన్య సిబ్బందిలో 4 లేక 5 శాతం మాత్రమే కార్మిక వర్గానికి చెందుతారని పేర్కొన్నారు. కాని సహజంగానే యీ శాతం దేశానికి, దేశానికి మారుతుంటుంది. విశ్వసనీయమైన అంచనా వెయాలంటే ప్రత్యేక అధ్యయనం జరపాల్సి వుంటుంది. | </p> |
| <p> | ఈ విధంగా శ్రమజీవి మేధావులు క్రమానుగతంగా కార్మిక వర్గానికి సన్నిహితు లవుతున్నారు. పైన చూపిన కారణాల మూలంగానూ, వారి ఆదాయల స్థాయినిబట్టీ, మానసిక శ్రమలో అధికాధికంగా యాంత్రికీకరణ, స్వయం చలన పద్ధతులు ప్రవేశపెట్టడం వలన కలుగుతున్న నిరుద్యోగ ప్రమాదంతో ఎక్కువవుతున్న ఆర్థిక భద్రతా రాహిత్యం వల్లనూ మేధావులలో కొందరు కార్మిక వర్గానికి మరింత చేరువ అవుతున్నారు. రాజకీయ సమస్యలపై అంతకంతకు కార్మికవర్గ వైఖరులనే చేపడుతున్నారు. కార్మిక వర్గంతో చేరి సమ్మెలు కడుతున్నారు. కార్మిక వర్గంతో చేరి సమ్మెలు కడుతున్నారు. కార్మిక వర్గ పోరాట రూపాలనే తాము వాడుతున్నారు. | </p> |
| <p> | మేధావులలోని యీ విభాగపు వైఖరిలోను, కార్మికవర్గంతో వారికి గల సంబంధాలలోను వస్తున్న మార్పులు శాస్త్రీయ, సాంకేతిక విప్లవ ప్రత్యక్ష ఫలితాలు కావనే విషయాన్ని నొక్కి చెప్పడం చాల ముఖ్యం. శాస్త్రీయ, సాంకేతిక పురోగతిని తమ స్వార్థ ప్రయోజనాలకై వినియోగించుకుంటూ శ్రామిక మేధావులను అధికాధికంగా కొల్లగొడుతున్న గుత్త పెట్టుబడిదారుల దోపిడీ మూలంగానే వారిలో యీ కొత్త మార్పులు వస్తున్నాయి. శాస్త్రీయ, సాంకేతిక విప్లవం తనంతట తానుగా గాక, ఏ పెట్టుబడిదారీ ఉత్పత్తి సంబంధాల పరిధిలో ఉత్పత్తి శక్తులు పెరుగుతున్నాయో, ఆ ఉత్పత్తి సంబంధాలపట్ల నానాటికీ | </p> |

| | | |
|---|---|---|
| | పెరుగుతూన్న అసంతృప్తి శారీరకేతర శ్రమలో నిమగ్నులై వున్నవారిని బూర్జువా వర్గానికి వ్యతిరేకంగా వర్గ పోరాటంలోకి లాక్కొచ్చి, కార్మికవర్గ మిత్రులుగా మారుస్తోంది. | |
| <p> | శ్రమజీవి మేధావులను కార్మికవర్గానికి సన్నిహితం చేయడానికి తోడ్పడుతూన్న విషయాల్లో సామాజిక- ఆర్థిక కారణాలే గాక రాజకీయ నైతిక, సిద్ధాంత అంశాలు కూడా వున్నాయి. మేధోపజీవులు రాను రాను మరింత ఎక్కువగా గుత్తపెట్టుబడిదారీ పాలన, ప్రజాస్వామ్య వ్యతిరేక, మానవతా వ్యతిరేక సామ్రాజ్యవాద స్వభావానికి పాలకవర్గాల దురాక్రమణ పూరిత విధానాలకు, జాతి వెలి విధానము, దురహంకారము, పెట్టుబడిదారీ సమాజ భావ దారిద్ర్యానికి వ్యతిరేకంగా ప్రతిఘటనా క్రమంలో ముందు కొస్తున్నారు. | </p> |
| | | |
| <p> | గుత్త పెట్టుబడిదారీ విధానాలకు వ్యతిరేకంగా శ్రామికప్రజల వర్గ పోరాటాల విస్తృతి, తీవ్రత చూస్తే పెట్టుబడిదారీ ప్రపంచం యొక్క సాంఘిక – ఆర్థిక - రాజకీయ జీవితంలో కార్మికవర్గం రానురాను మరింత చురుకైన పాత్ర వహిస్తున్నట్లు తెలుస్తుంది. బ్రిటనులో సమ్మెల్లో పాల్గొన్న కార్మికుల సంఖ్య 1950 లో 302,000 వుండగా 1972 లో అది 1,75,000 లకు పెరిగింది. అలాగే జపానులో 763,500 నుండి 1,669,000 లకు, అమెరికా సంయుక్త రాష్ట్రాల్లో 1960 లో 1,320,000 నుండి 1972 లో 1,700,000 లకు పెరిగింది. ఆరు ప్రధాన పెట్టుబడిదారీ దేశాల్లోని సమ్మెదారుల మొత్తం సంఖ్య 1950 లో 8,619,200 నుండి 1972 లో 15,816,000 లకు పెరిగింది. | </p> |
| <p> | కార్మికవర్గంలో పెరుగుతూన్న సమరశీలతకు నిదర్శనంగా అది చేపట్టిన అనేక చర్యలకు స్పష్టమైన రాజకీయ స్వభావంవుంది. ఉదాహరణకు బ్రిటనులో జరిగిన సమ్మెలు బూర్జువా రాజ్య వ్యవస్థకు, దాని వర్గ చట్టాలకు వ్యతిరేకంగా యొక్కు పెట్టబడ్డాయి. బ్రిటిషు కార్మికోద్యమానికి సంబంధించినంతవరకు యిది గమనంలోకి తీసుకోవాల్సిన కొత్త విషయం. 1972 జులై 22 న, 1926 సాధారణ సమ్మె తర్వాత మొదటిసారిగా టి.యు.సి. జనరల్ కౌన్సిల్ కార్మిక వ్యతిరేక పారిశ్రామిక సంబంధాల చట్టం ప్రాతిపదికపై నెలకొల్పబడిన పారిశ్రామిక ట్రిబ్యునల్చే ఖైదు చేయబడిన ఐదుగురు లండన్ నావికా కార్మిక సమ్మె నాయకుల విడుదల కోసం అధికారయుతంగా సాధారణ సమ్మెకు పిలుపిచ్చింది. కన్సర్వేటివ్ ప్రభుత్వం వెనుకడుగువేసి నావికా కార్మిక నాయకులను విడుదల చేయక తప్పలేదు. సమ్మెదారుల ప్రధాన కోర్కెలు అంగీకరించబడ్డాయి కూడా. | </p> |
| <p> | ఇటాలియన్ కార్మికులు తమ తక్షణ ఆర్థిక కోర్కెలను, తక్షణావసరాలైన దేశవ్యాప్త సంస్కరణల డిమాండుతో ముడి పెడుతున్నారు. 1973 ప్రారంభంలో ఇటాలియన్ కార్మిక వర్గం దేశాన్ని నూతన గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక చర్యల వెల్లువతో ముంచెత్తింది. 1973 జనవరి 12 న మూడు పెద్ద ట్రేడ్ యూనియన్ కేంద్రాల పిలుపుపై 2 కోట్ల మంది కార్మికులు సాధారణ సమ్మె జరిపి తమ పనిముట్లను కింద పడవేశారు. ఈ సమ్మెదారులు మరింతమందికి పనులు చూపమని, నిరుద్యోగాన్ని నిర్మూలించమని, దేశ దక్షిణ ప్రాంతాలను అభివృద్ధి పరచాలనీ, నూతన ఆర్థిక, సాంఘిక విధానాలు అవలంబించాలనీ, ఇటలీ రిపబ్లిక్లో ప్రజాస్వామ్యాన్ని పటిష్టతరం చేయాలని డిమాండు చేశారు. | </p> |
| <p> | ఈ విషయాలన్నీ కమ్యూనిస్టు — కార్మిక పార్టీల ప్రకటన ఎంత సరయిందో నిరూపిస్తున్నాయి. దానిలో | </p> |

| | | |
|---|---|---|
| | యిలా పేర్కొనబడింది. “పెట్టు బడిదారీ విధాన దుర్గాల్లో, యీ మధ్య జరిగిన ఘటనలు తెలియజెప్తున్నట్లుగా కార్మికవర్గం విప్లవ పోరాటం యొక్క, సమస్త సామ్రాజ్యవాద వ్యతిరేక ప్రజాతంత్రోద్యమం యొక్క ప్రధాన చోదకశక్తి.” | |
| <p> | సమకాలీన పెట్టుబడిదారీ విధాన వాస్తవికతకు సంబంధించిన యీ సత్యాలను గరాడీ నిరాకరిస్తూ, గుత్త పెట్టుబడిదారీ వ్యతిరేక శక్తులలో కార్మికవర్గ నాయకత్వ పాత్రను వాస్తవానికి ఉపేక్షిస్తున్నాడు. ఈ ప్రాథమిక సమస్యపై ఆయన మార్క్సిజంతో తెగతెంపులు చేసుకొని, మితవాద సంస్కరణ వాదులతోను, పెట్టుబడిదారీ సిద్ధాంతవేత్తలతోను చేరిపోతున్నాడు. | </p> |
| <p> | గరాడీ ప్రతిపాదిస్తున్న “నూతన చారిత్రక సంఘటన” విప్లవ పోరాటంలో కార్మికవర్గ నాయకత్వ పాత్రను నిరాకరించడంతోనే సరిపుచ్చుకోదు. కార్మికవర్గంతో మేధావులను ఐక్యంచేసే పథకంలో ఆయన యింకా ముందుకు సాగి మేధావుల నాయకత్వ పాత్రను నొక్కి వక్కాణిస్తున్నాడు. “అమెరికా సంయుక్త రాష్ట్రాల్లోను, పెట్టుబడిదారీ ప్రపంచం మొత్తంమీదనూ నూతన శాస్త్రీయ, సాంకేతిక విప్లవం” ఫలితంగా తల యెత్తుతున్న వైరుధ్యాలను, తత్ఫలితంగా “కార్మికవర్గ కూర్పులో” కలుగుతున్న మార్పులను, అమెరికా సంయుక్త రాష్ట్రాల్లాంటి దేశాల్లో ఉత్పత్తి శక్తుల అభివృద్ధిలో విజ్ఞానశాస్త్రం అంతకంతకు ప్రధానమైన పాత్ర వహిస్తున్న కారణంగా ఉత్పత్తి, పంపిణీ వ్యవస్థల సంబంధాలలో వస్తున్న మార్పులను గురించి ఆయన వ్రాస్తున్నాడు: | </p> |
| | | |
| <p> | “వుత్పత్తి దారు—పనిముట్లు—ఉత్పాదిత వస్తువు” అన్నసూత్రంద్వారా వ్యక్తమవుతున్న ప్రకృతిలో మనుషికున్న సంబంధాల రూపాలు మానవజాతి చారిత్రకాభివృద్ధిక్రమంలో క్రమానుగతంగా నిర్దిష్టసూత్రాలద్వారా రూపుదాల్చినై, “ఉత్పత్తిదారు—చేతపనిముట్లు-వస్తువు”, “వుత్పత్తిదారు—యంత్రము-వస్తువు”. “ఉత్పత్తిదారు-స్వయం చలన యంత్రము-వస్తువు”. ఉత్పత్తి సాధనాల ద్వారా ఉత్పత్తిదారుకు, ఉత్పాదిత వస్తువుకు మధ్యగల సంబంధాల రూపాలు క్రమానుగతంగా ప్రగతిశీలమార్గంలో మెరుగవడం అనంతంగానో, లేదా పరిమితంగానో వున్నాయని మనం భావించవచ్చు. కాని ఒకవిషయం మాత్రం నిర్వివాదం, శ్రమ సాధనాల అభివృద్ధి క్రమం లోని ఏ దశ లో నైనా, యీ పనిముట్లద్వారా వస్తువుకో ఉత్పత్తి దారు సంబంధాలు విభిన్న రూపాల్లో వుంటాయి. | </p> |
| <p> | తాను ప్రకృతిపై కృషిజరిపే రూపాలను మెరుగు పరచుకోవడం ద్వారాను, వాటిని మరింత పరోక్షం చేయడం ద్వారాను మనిషి వాస్తవంలో ప్రకృతికి మరింత సన్నిహితుడవుతున్నాడు, దానిపై ప్రాబల్యాన్ని మరింతగా పెంచుకుంటున్నాడు. ఉత్పాదన క్రియకు బహుముఖ కర్తవ్యాలను అప్పగించడంద్వారా, అతడు శ్రమసాధనాలు ఉత్పత్తిదారుకు, అతని ఆశయాలు, అవసరాలకు మరింత సమర్థతతో సేవచేసేలా చేయగలుగు తున్నాడు. కనుక స్వయంచలిత ఉత్పత్తి విధానాన్ని “ఉత్పత్తిదారు-పనిముట్లు-వస్తువు” అన్న సూత్రం నుండి కార్మికుణ్ణి తొలగించివేసే క్రమంగానూ, కార్మికుడి ప్రత్యక్ష ఉత్పాదక శ్రమను క్రమానుగతంగా మినహాయించేదిగాను చూడడమంటే అభివృద్ధి నిరోధక, సామాజిక ఊహా కల్పనలను వ్యక్తీకరించడమే గాక, వాస్తవ సామాజిక పురోగమనధోరణుల సారాంశాన్ని అర్థం చేసుకోవడంలో ఘోరంగా విఫలం కావడమే. | </p> |

| | | |
|---|---|---|
| <p> | శాస్త్ర, సాంకేతిక మేధావుల సిబ్బందిని సజీవ శ్రమ యొక్క ప్రధాన పరివాహకులనుగా చూడడంద్వారా, సజీవ, సహకారి, వస్తు రూప, విశ్వజనీన శ్రమ గురించి మార్క్స్ చెప్పిన విషయాలను గరాడీ అతి మొరటుగా వక్రీకరిస్తున్నాడు. | </p> |
| <p> | ఈనాడు సజీవులైన శ్రామికుల శ్రమతో, ముందు తరాల వారి శ్రమను కొంతవరకు మేళవింప జేయడం వల్ల పుట్టిన, "విశ్వ జనీన శ్రమ అంతయూ శాస్త్రీయ శ్రమ"యే, నని మార్క్స్ చెప్పగా లేనిది, మానవ నాగరికత అవతరించినప్పటి నుండి జీవించిన మొత్తం శాస్త్రజ్ఞుల్లో 90 శాతము నేడు మన కళ్ళముందు జీవిస్తున్నారని యునెస్కో నివేదిక చెప్తున్న యీనా డీ నిర్వచనం దాదాపుగా చెల్లుబాటు కాకుండా పోయిందని గరాడీ వ్రాస్తున్నాడు: దాదాపు సమస్త "విశ్వజనీన" (శాస్త్రీయ) శ్రమ "సహకరశ్రమ" (సజీవ శ్రమ)లో అవిభాజ్య భాగంగా కలిసిపోయారు గనుక" అంటాడు. | </p> |
| <p> | గరాడీ వస్తురూప శ్రమను విశ్వజనీన శ్రమతోను, సజీవశ్రమను సహకార శ్రమతోను అభేదంగా చూస్తున్నాడు. వాస్తవంలో యీ భావాలు ఒకటి కావు. "విశ్వజనీన శ్రమ సమస్తము శాస్త్రీయ శ్రమే అంతా పరిశోధనే, ఆవిష్కారమే" అవుతుంది. శాస్త్రీయశ్రమ అంతా వస్తురూప శ్రమకాదు గనుక, అవి రెండూ సమానాలని చెప్పడం సరికాదు. | </p> |
| <p> | "సహకారశ్రమ.... వ్యక్తుల ప్రత్యక్ష సహకారమే." ఇక సజీవ శ్రమ అన్నప్పుడు నూతన ఉత్పత్తులకు గతకాలపు శ్రమఫలితాలను బదలాయించు తుందని వేరే చెప్ప పనిలేదు. "వ్యక్తులు ప్రత్యక్షంగా చేసుకునే సహకారమంతా" సజీవశ్రమ కర్తవ్యాలను నిర్వర్తింపజాలదని మనం స్పష్టంగానే అర్థంచేసుకోవచ్చు. కనుక యీ సందర్భంలోనూ యీ భావాలకు సారూప్యతేలేదు. | </p> |
| <p> | మార్క్స్ నిర్వచించిన సువ్యవస్థితమైన ప్రతిపాదనలలో కృత్రిమ గంద్రగోళం సృష్టించడం, గతకాలపు శ్రమను సజీవశ్రమగా "పరవర్తింప జేయడం" యొక్క లక్ష్యాన్నే నిర్వర్తిస్తుంది. | </p> |
| | | |
| <p> | శాస్త్ర, సాంకేతిక విప్లవాన్ని గుడ్డిగా ఆరాధిస్తూండడంతో ఆయన యీనాటి ప్రపంచ సామాజిక విప్లవం "మార్క్స్, లెనిన్ లు సంకల్పించిన దానికంటే చాలా భిన్నంగా వుంటుంద"న్న నిరాధారమైన, తప్పు నిర్ధారణకు వస్తున్నాడు. | </p> |
| <p> | సమకాలీన పెట్టుబడిదారీ విధానం యొక్క "జీవశక్తి" గూర్చిన రివిజనిస్టుల భావన- పెట్టుబడిదారీ దేశాలలో శాస్త్రసాంకేతిక ప్రగతివల్ల ఎదుర్కొంటున్న సాంఘిక సమస్యల విశ్లేణపై ఆధారపడింది కాదు గనుక— అశాస్త్రీయమైనది. పెట్టుబడిదారీ సమాజంలోని సామాజిక పరిణామాలను మసిపూసి మారేడుకాయజేసి, చారిత్రకంగా దానికి అంత్యదశ దాపురించిందన్న సత్యాన్ని ఆచరణరీత్యా నిరాకరిస్తున్నారు. | </p> |
| <p> | పెట్టుబడిదారీ వ్యవస్థ "స్థిరత్వాన్ని" గూర్చి నొక్కిచెబుతూ, ఫిషర్ పెట్టుబడిదారీ విధానంలో త్వరితగతి పెరుగుతూన్న ఉత్పత్తి శక్తులను, శ్రామిక ఉత్పాదకతలో, జాతీయోత్పత్తులలో కలుగుతున్న అభివృద్ధిని గురించి పేర్కొంటున్నాడు. "నేడున్నది రోగ గ్రస్తమైన, మరణాసన్నమైన పెట్టుబడిదారీ విధానంగాక జీవవంతమైనది." కాని ఆ వృత్తి వుంటున్న ఉత్పత్తిలోని ఎగుడు దిగుళ్ళు, ఉత్పాదక వనరులను పూర్తిగా వినియోగించుకోక పోవడం, సామాజిక వైరుధ్యాలు వగైరా పెట్టుబడిదారీ ఆర్థిక | </p> |

| | | |
|---|---|---|
| | విధానంలోని రుగ్మతలను ఆయన పరిగణనలోకే తీసుకోవడంలేదు. | |
| <p> | రివిజనిస్టుల దృష్టిలో సామ్రాజ్యవాద దుర్గాలైన బాగా అభివృద్ధి చెందిన పెట్టుబడిదారీ రాజ్యాల్లో విప్లవకర పరిణామాలు అసంభవం. "మొత్తం మీద.... వర్తమాన పారిశ్రామిక సమాజంలో ఒకే దెబ్బతో విజయం సాధించి, విజయాన్ని నియంతృత్వం నెలకొల్పడం ద్వారా సుస్థిరం చేసుకోగల విప్లవం జరగడం సంభమేమీకాదు" అంటాడు ఫిషర్. "అమెరికా ఆర్థికాభివృద్ధియొక్క ప్రస్తుత దశలో నికృష్ట దారిద్ర్యం కారణంగా కనులు తెరిపిడిపడ్డ కార్మికవర్గం తిరుగుబాటుకు పూనుకునే పరిస్థితి వచ్చి అమెరికా సంయుక్త రాష్ట్రాలలో సోషలిజం ఏర్పడుతుందని మనం సకారణంగా ఆశించవచ్చునా?" అని గరాడీ ప్రశ్నిస్తున్నాడు. | </p> |
| <p> | రివిజనిస్టులు పెట్టుబడీదారీ సమాజంలో మౌలిక, సామాజిక వైరుధ్యాలు (పెట్టుబడికి, శ్రమకు మధ్య; బూర్జువావర్గానికి, శ్రామికవర్గానికి మధ్య) వున్నాయని, అవి వర్గ పోరాటానికి, తద్వారా సోషలిస్టు విప్లవానికి దారి తీస్తాయన్న విషయాన్ని నిరాకరిస్తారు. దానికి బదులుగా వారు విప్లవంతో నిమిత్తం లేకుండా, సంస్కరణల ద్వారా పరిష్కరింపబడగలవని తాము విశ్వసిస్తున్న సాంకేతిక వైరుధ్యాల గురించి మాట్లాడ్డారు: "ఒక చెంప ఉత్పత్తి శక్తులను, మరోచెంప సమకాలీన విజ్ఞాన శాస్త్రము, సాంకేతిక విజ్ఞానము, శ్రమలు వుత్పత్తి చేస్తున్న ప్రతీదాన్ని దుర్వినియోగము, వృథా చేయడమే యీనాటి సమాజంలోని వైరుధ్యము, ఇది క్రమ క్రమంగా ఒక సామాజిక శక్తిగా మారి తీరుతుంది. ఒక్క శ్రామిక వర్గానికీ, బూర్జువా వర్గానికి మధ్యనేగాక, నాకు దీనిలోనే ప్రధాన వైరుధ్యం కన్పడుతూంది" అని వ్రాస్తున్నాడు ఫిషర్. | </p> |
| <p> | అందువల్ల రివిజనిస్టులు వర్గాలు, వర్గపోరాటం గురించిన మార్క్సిస్టు-లెనినిస్టు ప్రాథమిక సూత్రాలను త్రోసిపుచ్చుతున్నారు. ప్రపంచ విప్లవ క్రమం యొక్క ప్రధాన కర్తవ్యాలను అవగతం చేసుకోలేక, విప్లవాన్నిగాక సంస్కరణలతో సరిపెట్టుకోవాలని కోరుతున్నారు. వారు పెట్టుబడిదారీ వాస్తవికతను సాంకేతిక విలువలరీత్యా అంచనా కడుతూ, ఆచరణలో పెట్టుబడిదారీ విధానంతో రాజీపడిపోతున్నారు. | </p> |
| | | |
| <p> | ప్రపంచ సోషలిస్టు వ్యవస్థను చీల్చాలనే లక్ష్యంతో "జాతీయ కమ్యూనిజం" భ్రష్ట సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన కమ్యూనిస్టు వ్యతిరేకులతో చేరి, యీ మితవాద రివిజనిస్టులు యూరోపు, ఆసియా, ఆఫ్రికా వగైరా "సోషలిజాలను", సోవియటు, జెకొస్లావక్, ఫ్రెంచి తదితర ప్రత్యామ్నాయ సోషలిజం "నమూనాలను" ప్రతిపాదిస్తున్నారు. అలా ప్రతిపాదించే సందర్భంలో వారు ఆయా దేశాల విశిష్ట జాతీయ లక్షణాలను (తరచుగా పాత, కాలం చెల్లిపోయిన జాతీయ సాంప్రదాయాలను), సోషలిస్టు నిర్మాణంలో ఒక జాతి హద్దులకే పరిమితమై, క్షణికమైన పద్ధతులను, రూపాలను సార్వజనీనమైనవిగా చిత్రించి, నూతన సమాజ నిర్మాణంలో వ్యక్తమయ్యే యెట్టి లోపాలనైనా వినియోగించుకొని దెబ్బ తీయాలని వారు ప్రయత్నిస్తున్నారు. | </p> |
| <p> | ఈ విప్లవ విద్రోహులు "సోవియట్ తరహా సోషలిజం" పై ప్రత్యేకించి అతి విషపూరితమైన దాడిని కేంద్రీకరిస్తున్నారు. దానిని ఒక జాతి హద్దులకే పరిమితమైన, సంకుచితంగా స్థానికమైన. పూర్తి "రష్యన్" విశేషంగాను, మార్క్సిజంతో దాని కెట్టి సాజాత్యమూ లేదని చెప్తునారు. ఈ సందర్భంలో | </p> |

| | | |
|---|---|---|
| | రివిజనిస్టులు లెనిన్ విఖ్యాత సిద్ధాంత ప్రతి పాదనలను బహిరంగంగానే సవాలు చేస్తున్నారు. లెనిన్ రష్యన్ విప్లవ నమూనా సమస్త జాతుల వారికి "అత్యంత విలువైన సందేశాన్ని" యిస్తున్నదని దాన్ని మినహాయించి ఎవరూ ఏదీసాధించజాలరనీ, సోషలిజం నిర్మాణం సమస్త దేశాలకు సర్వసాధారణంగా వర్తించే కొన్ని సామాన్య సిద్ధాంతాల ననుసరించి సాగుతుందని ఆయన చెప్పారు. | |
| <p> | ఈ విధంగా రివిజనిస్టుల "సోషలిజం నమూనాల" భావాలు సోషలిస్టు సామాజిక-ఆర్థిక వ్యవస్థ ఏకీకృత స్వభావం గూర్చిన శాస్త్రీయ అవగాహనను వక్రీకరించడంపై ఆధారపడి వున్నాయి. అలాంటి వక్రీకరణ రెండు ప్రధాన దిశలలో పయనిస్తూంది. అలాంటి వాటిలో ఒక దాని ననుసరించే వారు సోషలిజానికి స్పష్టమైన రివిజనిస్టు అవగాహనతో బహురూప అన్వయం చెపుతూ, సోషలిజం స్థానంలో సోషలిజం సారాంశానికి అనేక సోషలిస్టేతర లక్షణాలను జతచేయడం ద్వారా అశాస్త్రీయమైన "జాతీయ సోషలిజం" భావాలను ప్రతిష్ఠించాలని ప్రయత్నిస్తున్నారు. తదితరులు "సోషలిజం నమూనాలు" అన్న భావాన్ని సోషలిస్టుపరివర్తన సాధించడాని కనువైన విభిన్న మార్గాలు, పద్ధతులుగా స్వీకరిస్తున్నారు. | </p> |
| <p> | డబ్ల్యు, లియోన్హార్డ్ అనే విద్రోహి "మార్క్సిజం-త్రివిధ విభజన" అన్న తన గ్రంథంలో సోషలిజం నమూనాల స్వరూపము "మానవతా పూరిత సోషలిజం", "బహురూప సోషలిజం", "ప్రజాస్వామ్య సోషలిజం", "మానవతా ముఖం కల్గిన సోషలిజం" వగైరా భావనల ద్వారా వ్యక్తీకరించ బడుతూన్నదని వ్రాస్తున్నాడు. ఈ రచయిత ఎట్టి దాపరికమూ లేకుండా, ఈ భావాలన్నీ ప్రధానంగా సోషలిజం నిర్మాణంలో సోవియట్ అనుభవానికి వ్యతిరేకంగా ఎక్కుపెట్ట బడ్డాయని ఒప్పు కుంటున్నాడు. "సోవియట్ నమూనా" నిరాకరణతో బాటు "సోషలిజానికి నూతన మార్గాల నన్వేషించే ప్రయత్నాలతో బాటు, ముఖ్యంగా సోషలిస్టు సమాజపు నూతన నమూనాలను అభివృద్ధిపరిచేందుకు కూడా ప్రయత్నాలు జరుగుతున్నాయి." | </p> |
| <p> | రివిజనిస్టు సిద్ధాంతవేత్తలచే ప్రతిపాదించబడిన "సోషలిజం నమూనాలు" నిజంగా అసంఖ్యాకంగా వున్నాయి. కాని వాటి మౌలిక లక్షణాలను జాగ్రత్తగా పరిశీలించినట్లయితే అవన్నీ కూడా ఒకే సామాన్య "నమూనా" తప్ప మరేమీ గాదని తెలిసిపోతుంది. ఈ "నమూనా"ల సారాంశం కమ్యూనిస్టు వ్యతిరేకత, నేడు ఆచరణలో నున్న సోషలిజానికి-ప్రపంచ సోషలిస్టు వ్యవస్థకు, శాస్త్రీయ కమ్యూనిజం సిద్ధాంతానికి వ్యతిరేకంగా అమ్మకానికి పెట్టిన సరుకు, అది. | </p> |
| | | |
| <p> | 1970 లో సోషలిస్టు దేశాలలో కార్మికవర్గ సభ్యుల సంఖ్య 110 మిలియనులకంటె అధికముగా వున్నది. పరస్పర ఆర్థిక సహాయ సమితి (సి. ఎమ్. ఇ.ఎ) రాజ్యాల లోని మొత్తము శ్రామిక ప్రజలలో సగముమంది కార్మిక వర్గానికి చెంది ఉన్నారు. సోవియట్ యూనియన్, జెకోస్లొవేకియా, జర్మన్ ప్రజాతంత్ర రిపబ్లిక్ హంగరీలలో మొత్తము శ్రామిక ప్రజలలో కార్మిక వర్గము 50 నుండి 60 శాతము వరకు వుంది. | </p> |
| <p> | సోషలిస్టు సమాజములో కార్మికవర్గ నాయకత్వ పాత్రను యీ క్రింద పేర్కొన్న అంశాలు చాలవరకు నిర్ధారిస్తాయి.... | </p> |

| | | |
|---|---|---|
| <p> | మొట్ట మొదటిది: కార్మికవర్గమే ప్రధానమైన ఉత్పత్తి శక్తి కావడం వారు ప్రధానంగా భారీ పరిశ్రమలలో పనిచేస్తుంటారు. ఈ భారీ పరిశ్రమలు ప్రధానమైన ఉత్పత్తి సాధనాలను ఉత్పత్తి చేస్తున్నందువల్ల, వ్యవసాయముతోసహా ఆర్థిక వ్యవస్థలోని సమస్త రంగాలలోను విస్తృత పునరుత్పత్తికి అవకాశాలు కల్పిస్తున్నాయి, సహజంగానే సోషలిస్టు సామాజిక శ్రమ సంఘటనములో కార్మిక వర్గము నాయకత్వపాత్ర వహిస్తుంది. ఎందువల్లనంటే ఉత్పత్తి సాధనాలను తయారు చేయడంతోను, శాస్త్రీయంగా, సాంకేతికంగా పురోగమించిన ఆర్థిక రంగాలతోను దానికి ప్రత్యక్ష సంబంధా లుండడమే. భౌతిక సంపదయొక్క ప్రధానమైన ఉత్పత్తిదారు కార్మికవర్గమే, శాస్త్రీయ, సాంకేతిక విప్లవ చోదక శక్తి కూడా కార్మికవర్గమే. వ్యవసాయము, సేవా రంగాలతోసహా సోషలిస్టు ఆర్థిక వ్యవస్థలోని అన్ని రంగాలకు అత్యంత ప్రగతిశీలమైన పారిశ్రామికోత్పత్తి రూపాలనూ, పని పద్ధతులనూ వ్యాప్తి చేయడంద్వారా కార్మిక వర్గము సామాజిక పురోభివృద్ధికి తోడ్పడుతుంది. | </p> |
| <p> | రెండోది: సోషలిస్టు ఆస్తి రూపాలలో అత్యంత ప్రగతిశీలమైన ప్రభుత్వ ఆస్తి రూపముతో కార్మికవర్గం ముడిపడి వుంది. అత్యంత ప్రగతిశీలమైన యీ ఆస్తి రూపాన్ని తగిన భౌతిక పూర్వ రంగము ఏర్పడగానే విశ్వజనీనము చేయడానికి, ఒకే కమ్యూనిస్టు ఆస్తి విధానాన్ని చేపట్టడానికి, అన్ని విధాలప్రయత్నించేది కార్మికవర్గమే. అనువైనపరిస్థితులు వుత్పన్నమైనపుడు సోషలిస్టు సహకార (సమిష్టి క్షేత్ర) ఆస్తిని కమ్యూనిస్టు ఆస్తిగా క్రమపరిణామం చెందించేది కార్మికవర్గమే. వ్యవసాయ కార్మికులు తదితర సామాజిక గ్రూపుల సాంఘిక పురోగతిని క్రియాశీలంగా బలపరిచేదికూడా కార్మికవర్గమే. | </p> |
| <p> | మూడోది: సోషలిజంలో రాజకీయ కార్యకలాపాల అత్యున్నత రూపాలనూ, సోషలిస్టు ప్రజాస్వామ్యమునూ నిర్వహించేది కార్మికవర్గమే. శ్రామిక సముదాయాల పరిధిలోనేగాక కార్మికవర్గం విశాల జాతీయ ప్రాతిపదిక పై కూడ పాలనా యంత్రం లోపాలు పంచుకుంటుంది. సమస్త సామాజిక గ్రూపులలోను (అత్యున్నత రాజకీయ నిర్మాణ స్వరూపమైన శాస్త్రీయ కమ్యూనిస్టుపార్టీని అగ్రగామి దళంగా గల) శ్రామిక వర్గం సోషలిస్టు సమాజ రాజకీయాభివృద్ధిలో ప్రధాన ప్రగతి ప్రోత్సాహక శక్తిగా పనిచేస్తుంది, దాని ప్రధాన వర్గప్రయోజనాలే సోషలిజం యొక్క ప్రధాన రాజకీయాభివృద్ధి లక్ష్యాన్ని— రాజ్యాంగ యంత్రాన్ని బలీయమొనర్చి. సోషలిస్టు ప్రజాస్వామ్య సర్వతోముఖ పురోభివృద్ధి సాధించడం నుండి, కమ్యూనిస్టు ప్రజా స్వయంపాలన వ్యవస్థను నెలకొల్పడం ద్వారా రాజ్యాంగయంత్రం ఉడిగిపోవడంవరకు --- నిర్ణయిస్తాయి. | </p> |
| <p> | నాలుగు: మార్క్సిస్టు-లెనినిస్టు సిద్ధాంత పతాకను చేబూనిన కార్మిక వర్గం రాజకీయ పరిపక్వతకు, సమిష్టి తత్వానికి, శ్రమపట్ల సామాజిక చేతనా దృక్పథానికి ప్రతీకగా నిలుస్తుంది. సమాజంలోని సమస్త విభాగాలకు కమ్యూనిస్టు సిద్ధాంత ప్రాతిపదకపై విద్యగరపడంలో కార్మికవర్గానికి తీవ్రమైన ఆసక్తి వుంది. ఎందుచేతనంటే తద్వారానే దాని అత్యున్నతాశయాలు సమాజంలో ప్రతి ఒక్క సభ్యుని ఆలోచనా ధోరణిలోకి, ప్రవర్తనా సరళలోకి ప్రవేశిస్తాయి. మార్క్సిస్టు- లేనినిస్టు దృక్పథం దిగ్విజయం సాధించడానికి దారి తీస్తుంది. | </p> |
| | | |

| | | |
|---|---|---|
| <p> | విశాల శ్రామిక ప్రజానీకం మనస్సులలోను, హృదయాలలోను తన నాయకత్వస్థానాన్ని అది వారిని ప్రగతిమార్గంలో సంపన్నత, ప్రజాస్వామ్యాభివృద్ధి మార్గంలో నడపడంలో తనకు గల వాంఛ, శక్తి సామర్థ్యాల పైన ఆధారపడి సంపాదించుకుంటుంది. | </p> |
| <p> | సోషలిస్టు కుటుంబంలోని అనేక దేశాల్లో యీనాడు అమల్లో వున్న బహుళ పార్టీ వ్యవస్థ సమాజంలో నిరంతరాయంగా వృద్ధిచెందుతూన్న రాజకీయ ఐక్యత యొక్క ఒక నిర్దిష్ట స్వరూపానికి ఒక ప్రతీకగా నిలుస్తుంది అని అనుభవం రుజువు చేస్తూంది. కమ్యూనిస్టు, కార్మిక పార్టీలతోబాటు, ఇతర ప్రగతిశీల పార్టీలు సోషలిజం, కమ్యూనిజం నిర్మాణానికి నడుంకట్టి పనిచేస్తాయి. మొత్తం శ్రామిక జనావళి ప్రయోజనాల సాధనకై తాను సాగించే బహుముఖ కృషిద్వారా సంతరించుకున్న మార్క్సిస్టు-లెనినిస్టు పార్టీ నాయకత్వ పాత్ర ఆచరణలో వాటి ఐకత్యకు గ్యారంటీ కలిగిస్తుంది. | </p> |
| <p> | సోషలిజం అంతస్సారంతో యే మాత్రమూ సంబంధంలేని బహుళ పార్టీ వ్యవస్థ కావాలని రివిజనిస్టులు వాదిస్తున్నారు. ఉదాహరణకు 1968లో కమ్యూనిస్టు పార్టీకి ఒక 'రాజకీయ ప్రతిపక్షం' ఏర్పరచాలని, "సమానతా ప్రాతిపదికపై భాగస్వామ్యం" కావాలని చురుగ్గా వాదిం చారు. అంటే, వాస్తవానికి సోషలిజం ప్రయోజనాలకు సిద్ధాంత రీత్యా శత్రువులయిన రాజకీయ సంస్థల నిర్మాణానికి అవకాశ మివ్వాలని కోరారు. | </p> |
| <p> | పరిణామదశనాటి పరిస్థితుల్లో, బహురూప ఆర్థిక వ్యవస్థల ఉనికితో, విభిన్న సామాజిక శక్తుల మధ్య వైరుధ్యం కొనసాగుతూండడంతో కార్మికవర్గ రాజకీయ అగ్రగామి దళానికి ఏదో ఒక మేరకు వ్యతిరేకులైన పార్టీల ఉనికికి భౌతిక ప్రాతిపదిక, అవకాశాలు వుంటాయి. కాని సంపూర్ణ సోషలిజం నిర్మించబడ్డ తర్వాత కార్మిక వర్గానికి, దాని పార్టీలకు "రాజకీయ ప్రతిపక్షం" కొనసాగడానికి కావలసిన భౌతిక ప్రాతిపదిక అంతర్హితమై పోతుంది. | </p> |
| <p> | రివిజనిస్టులు ప్రతిపాదించే "సోషలిజం నమూనా"లో వర్గ వైరుధ్యాలు గల పెట్టుబడిదారీ సమాజం యొక్క బూర్జువా ప్రజాస్వామ్య రాజకీయ యంత్రాంగాన్ని, పెట్టుబడిదారీ విధానానికి పూర్తిగా విరుద్ధమైనట్టి, పరస్పర విరుద్ధ ప్రయెజనాలు గల వర్గాలు లేనట్టి, బూర్జువా ప్రజాస్వామ్యపు గీటురాళ్లు ఏమాత్రమూ వర్తించనట్టి సోషలిస్టు సమాజ భూభాగంపై నాటాలని చూస్తున్నారు. అంతేగాక, ప్రతి చారిత్రక యుగంలోను, ఒక నిర్దిష్ట ఉత్పత్తి విధానానికి (అంటే ఒక నిర్దిష్ట సామాజిక-ఆర్థిక వ్యవస్థ) అనుగుణమైన ఒక విశిష్ట రాజకీయ వ్యవస్థ వుంటుందని, దాని స్వరూప స్వభావాలను ఆ సమాజపు ఆర్థిక పునాది స్వభావం ప్రాతి పదికపైనే నిర్వచించడం సాధ్యపడుతుందన్న చారిత్రక భౌతికవాద మౌలిక సూత్రీకరణను వారు పూర్తిగా విస్మరిస్తున్నారు. | </p> |
| <p> | పెట్టుబడిదారీ సమాజానికి బహుళ పార్టీ రాజకీయ వ్యవస్థ అత్యంత సహజమైనది, ఎందుచేతనంటే శ్రామికవర్గము, దాని మిత్రవర్గాలు, విభాగాలయిన శ్రామిక ప్రజానీకము లేకుండా ఆ వ్యవస్థయే మనజాలదు. మధ్య తరగతిగా పేర్కొనబడుతున్న పెటీ బూర్జువా వర్గపు ఉనికి సామ్రాజ్యవాద దశలో కూడా కొనసాగుతుంది. పరస్పర విరుద్ధ వర్గాలు, సామాజిక గ్రూపులుగా విభజితమై వున్న బూర్జువా సమాజంలో అట్టి విభిన్న వర్గాల ప్రయోజనాలను వ్యక్తీకరించే రాజకీయ పార్టీల ఉనికి, వాటి మధ్య పోరాటమూ, పాలక పార్టీకి వ్యతిరేకంగా చట్టబద్ధ, చట్టవిరుద్ధ రూపాల్లో వ్యతిరేకత వ్యక్తంకావడమూ | </p> |

| | | |
|---|---|---|
| | అత్యంత సహజం, తప్పనిసరి కూడా. | |
| <p> | వీటిలో ఏ ఒకటి సోషలిజానికి వర్తించదు. రాజకీయాధికారాన్ని కైవసం చేసుకున్న తర్వాత కార్మికవర్గం క్రమానుగతంగా ఉత్పత్తి సాధనాలపై ప్రైవేటు యాజమాన్యాన్ని రద్దుచేసి, ప్రజా యాజమాన్యాన్ని నెలకొల్పుతుంది. ఇందుకై పెట్టుబడిదారుల, భూస్వాముల ఆస్తులను స్వాధీనం చేసుకోవడము, సన్నకారు సరుకు ఉత్పత్తి స్థానే భారీ సోషలిస్టు సామాజికోత్పత్తిని ప్రవేశపెట్టడమూ తప్పనిసరి. | </p> |
| | | |
| <p> | గరాడీ, నిక్, మారేక్ తదితర రివిజనిస్టులు సోషలిస్టు మానవత గూర్చి తామర తంపరగా వ్రాస్తూ, మానవత గురించిన మార్క్సిస్టు బోధలకు తామొక్కరమే అన్వయకర్తల మని పోజు పెడుతున్నారు. వాస్తవానికి సోషలిస్టు మానవతకు వారు చెప్తున్న అన్వయానికి, ఆ భావం యొక్క నిజమై విషయసారముతో గాని, ఆ సమస్యను గూర్చిన మార్క్సిస్టు-లెనినిస్టు అవగాహనతో గాని ఎట్టి పొత్తూ లేదని స్పష్టమవుతూంది. | </p> |
| <p> | మానవతాభావం యెడ మార్క్సిస్టు-లెనినిస్టు అవగాహన సామాజిక వాస్తవికత నుండి, ఒకానొక ప్రజల నిజమైన వర్గస్వభావాన్ని బట్టి, ఆనాడున్న సామాజిక సంబంధాల స్వభావాన్ననుసరించి ఏర్పడుతుంది. అన్నివిధాలైన పీడననుంచి, నిరుపాదికత (alienation) నుండి మానవుడి సంపూర్ణ విముక్తికి, వ్యక్తియొక్క సమన్వయ పూర్వక సమగ్రాభివృద్ధికి అది మార్గం సుగమం చేస్తుంది. ఈనాటి మితవాద రివిజనిస్టులు అస్తిత్వవాద, మానవ శరీర నిర్మాణ తత్వవాద ప్రచారకుల, తదితర బూర్జువా తత్వశాస్త్రవేత్తల ఫాషనబుల్ ధోరణుల నుండి అరువు తెచ్చుకున్న భావాలతో, అనిర్దిష్ట, వర్గాతీత మానవ వ్యక్తిత్వము, "సర్వ సాధారణ" స్వేచ్ఛల గూర్చిన తమ భావాలను మిశ్రమంచేసి మానవత పై తమ బోధనలను రూపొందించు కుంటున్నారు. ఆ ప్రాతిపదికపై నిజమైన ప్రజలను, "తిరిగి రూపొందించాలని" బోధిస్తున్నారు. వారికి సంబంధించి నంతవరకు సోషలిస్టు సమాజ నిర్మాణము వర్గపోరాట జనితము, విప్ల వాత్మక పరిణామాల ఫలితమూ కాదు. వర్గాతీతమైన. సాధారణ మానవతా నైతిక ఆదర్శ సాధనకై అప్రయత్న కృతమైన ప్రజోద్యమంగానే కన్పట్టుతోంది. మానవుని శక్తి సామర్థ్యాల సర్వతోముఖాభివృద్ధికి ఒక సంపూర్ణ భౌతిక, సామాజిక, మానసిక సంశ్లిష్ట పూర్వరంగపు అవసర మెంతేనా వుంది. దోపిడీ సమాజంలో అత్యధిక సంఖ్యాక ప్రజలకు అట్టి అవకాశాలు కలిగించడం సాధ్యం కానే కాదు. కాని సోషలిజం శ్రమ జీవులందరికీ, సమాజ సభ్యులందరికీ— కొద్దిమంది వ్యక్తులకు కాదు— మానవతా లక్షణాలు. పెంపొందింపజేయడానికవసరమైన వాస్తవ పరిస్థితులను కలుగజేస్తుంది. ఇందులోనే నవ మానవుడి సృష్టికి కావలసిన విద్యా ప్రదానం, సోషలిస్టు మానవతా వాస్తవికతల సంశ్లిష్టత ఇమిడివుంది. | </p> |
| <p> | సోషలిస్టు సమాజంలో వ్యక్తికి దోపిడీనుండి, నిరుద్యోగంనుండి, జాతి, సామాజిక విపక్షతనుండి, లింగ వివక్షతనుండి సంపూర్ణ స్వేచ్ఛ లభిస్తుంది. సమాజంలోని ప్రతి సభ్యుడికి తనకిచ్ఛ వచ్చిన వృత్తి నెన్నుకునేందుకు, యాజమాన్యంలో క్రియాశీల పాత్ర వహించేందుకు, సృజనశీల శ్రమకు, అతని లేక ఆమె సామర్థ్యాల సంపూర్ణ వికసనకు సోషలిజం అవకాశం కల్పిస్తుంది. | </p> |
| <p> | ఈ సందర్భంలో శ్రామిక ప్రజల విద్యా, సాంస్కృతిక స్థాయి పెంపుదల చాల గొప్ప ప్రాధాన్యత | </p> |

| | | |
|---|---|---|
| | వహిస్తుంది. సోషలిస్టు కుటుంబదేశాలు చేసిన విధంగా ఏ ఒక్క పెట్టుబడిదారీ దేశం కూడా సమస్త ప్రజల విద్యా, సాంస్కృతిక పురోగతికి అనుకూల పరిస్థితులను ఏర్పాటుచేయదు. విజ్ఞానశాస్త్రము, సాహిత్యము, కళలు సాధించిన మహత్తర విజయాలను వారందరికి అందుబాటులోకి తీసుకురాదు. విప్లవాత్పూర్వపు రష్యాలో నాల్గింట మూడువంతుల మంది ప్రజలు నిరక్షరాస్యులు. ఈనాడు సోవియట్ యూనియన్ సర్వజనీన అక్షరాస్యతగల దేశంగా రూపొందింది. జాతియొక్క సమస్త సాంస్కృతిక సంపద ప్రజల కందుబాటులోకి తేబడింది. | |
| <p> | మార్క్సిజం-లేనినిజం సిద్ధాంత ప్రతిపాదకులు ప్రైవేటు యాజమాన్యము మీద, సమస్త విధాలైన దోపిడీలమీద నిషేధము, భౌతిక సాంస్కృతిక సంపదల అపారసృష్టి, శ్రామిక ప్రజలందరికి కమ్యూనిస్టు విద్య గరపడం వల్లనే నిజమైన వ్యక్తి స్వేచ్ఛకు, సమాజ, వ్యక్తి ప్రయోజనాల మధ్య సంపూర్ణ సమన్వయానికి, ప్రజల్లో అంతర్నిహితమై వున్న శక్తి సామర్థ్యా లన్నింటినీ పూర్తిగా వెలికిగొని రావడానికి నిర్ణయాత్మకమైన అనుకూల పరిస్థితు లేర్పడతాయని స్పష్టంగా గమనించారు. ఇందులోనే సోషలిస్టు సామాజిక వ్యవస్థ యొక్క నిజమైన మానవతా భావం యిమిడివుంది. | </p> |

</body></text>
</Doc>